# STUAP
## రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్
## The State Teachers' Union, Andhra Pradesh

STU

H.No. : 14-13-11, S.T.U. Bhavan, Kutumba Rao Street, Hanuman Peta, Vijayawada - 3

(Recognised by the Govt.Vide Lr.No. 1890 Dt.9-6-1947)
(Regd No. 82 of 1963)
*Permanent Member of A.P. Civil Services Joint Staff Council*



CH. JOSEPH SUDHEER BABU
President
Cell : 9849504011

Email ID's : stuap.2016@gmail.com, 1947stuap@gmail.com
Ph : 0866 - 2578959

GAJULA.NAGESWARA RAO
General Secretary
Cell : 9440216943


**ప్రత్యేకంగా మండల విద్యాశాఖాధికారులకు & ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు**

# http://palnadu.stuap.org Website ప్రారంభం

ప్రస్తుతము మండల పరిధిలోని పాఠశాలల విద్యాపంమైన ఆంశములను నిర్వర్తించుచూ దానితో పాటుగా పరిపాలన పరమైనటువంటి ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీసుపరమైన ఆంశములను కూడా నిర్వర్తించుట యందు మండల విద్యా శాఖాధికారులకు చాలా కష్టంగా యున్నది అనుటలో అతిశయోక్తిలేదు. అదే విధంగా ఉన్నత పాఠశాలలలోని ఉపాధ్యాయులకు సంబంధించి సర్వీసుపరమైన ఆంశములు నిర్వర్తించుట యందు కూడా ప్రధానోపాధ్యాయులకు చాలా కషంగా యున్నది అనుట లోను అతిశయోక్తి లేదు. అదేవిధంగా మండలంలోని ఉపాధ్యాయులకు అవసరం అయ్యే కనీస సమాచారము మరియు దానిక సంబంధించి అవసరమైన ఫారాలు తెలుసుకొని మండల విద్యాశాఖాధికారులకు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు సహాయ, సహకారాలు అందించుటలో మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కనీస బాధ్యత వహించాలి అనుటలో కూడా అతిశయోక్తి లేదు. మండల విద్యాశాఖాధికారులు/ప్రధానోపాధ్యాయులు మరియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండలంలోఒకవైపు విద్యార్థులు యొక్క అభివృద్ధికి,మరొకవైపు ఉపాధ్యాయులకు సంబంధించి సేవలు సక్రమంగా అందించినచో మండలంనందు విద్య ఎంతో సర్వతోముఖాభివృది చెందును. కాబట్టి మండల విద్యాశాఖాధికారులు / ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల యొక్క అభివృద్ధికి & ఉపాధ్యాయులకు అందించు సర్వీసు పరమైన సేవలు, అదే విధంగా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు కూడా తమ వృత్తికి న్యాయం చేయడం మరియు ఉపాధ్యాయులకు అందించు సర్వీసుపరమైన సేవలు అనేవి ఒకే నాణెమునకు వున్న బొమ్మ, బొరుస లాంటివి అని గమనించాలని కోరుచున్నాము.

ఉపాధ్యాయులకు సంబంధించి పలు రకాల సెలవులను మంజూరు చేయుట,వేతన స్థిరీకరణలు(పదోన్నతి/6/12/18/24 సం॥ల స్కేల్సు మంజూరు), పి.యఫ్, / ఎ.పి.జి.యల్.ఐ.లోనులు,బదిలీ ఉత్తర్వులు, సంపాదిత సెలవులను మంజూరు చేయుట, వీటిని నగదుగా మార్చు కొనుటకు ఉత్తర్వులు& పదవీవిరమణకు సంబంధించి అన్ని రకాల బెనిఫిట్స్ ఇప్పించుట యందు ప్రతి మండలం యందు ఎక్కువ శాతం **మండల విద్యా శాఖాధికారులు / ప్రధానోపాధ్యాయులు & ఒక క్లర్క్ / సర్వీసు విషయాలలో అనుభవం కలిగిన సీనియరు ఉపాధ్యాయులు** కష్ట పడవలసిన అవసరం ఎంతైన ఉండుట వలన వీరు పాఠశాలల నందలి విద్యార్థుల యెడల సమయం లేకపోవుట వలన ప్రత్యేకమైన శ్రద్ధ వహించక పోవడం తదనుగుణంగా పాఠశాలల అభివృద్ధి కొంత వరకు కుంటుపడుచున్నదనే ముఖ్యమైన భావనతో,**ప్రత్యేకంగా మహిళా అధికారులు** సులభతరంగా సేవలు అందించుటకుగాను మేము ఉపాధ్యాయులకు సంబంధించి కొన్ని ముఖ్యమైన **ఉత్తర్వులు** మరియు **కొన్ని కవరింగ్ లెటర్సు ఇతరాలు ప్రత్యేకంగా** ఈhttp://palnadu.stuap.org **వెబ్‌సైట్‌ను ది.24-01-2018న విజయవాడ రాష్ట్ర కార్యాలయం నందు** గౌరవనీయులైన మన ప్రియతమ యం.యల్.సి **శ్రీ కత్తి నరసింహారెడ్డి** వారి చేతుల మీదుగా ప్రారంభం చేయడం జరిగింది. దీనివలన కొంత వరకైన అధికారులకు మరియు వీరికి సహాయం చేయు వారికి మరిముఖ్యంగా యూనియన్ భాధ్యులకు ఉపయోగ పడునని ఉదశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. **ఈ బృహత్తర విషయంలో మావెనుక నుండి పరోక్షంగా సలహాలు / సూచనలు ఎల్లప్పుడదు అందించే పిడుగురాళ్ళ మండల సీనియరు ఉపాధ్యాయులకు అభినందనలు.**

మేము పొందు పరచినటువంటి మోడలు ఉత్తర్వులు & కవరింగు లెటర్సు కాపీలందు ఏదైన పొరపాటును గ్రహించిన యెడల సహృదయంతో మాకు తెలియ పరచి భవిష్యత్తు నందు ఇటువంటి కార్యక్రమములు చేయుటకు నిర్మాణాత్మకమైన మంచి సూచనలు ఇవ్వగలరని వినయపూర్వకంగా తెలియపరచు కొనుచున్నాము.

**ఇట్లు: సంఘ పటిష్టత కొరకు సదా మీ సేవలో**

**శ్రీ డి.దేవరత్నం,స్కూలు అసిస్టెంట్ (మాథ్స్)**
**జి.ప.ఉ.పాఠశాల,బ్రాహ్మణపల్లి.9949407437**

**శ్రీ షేక్ మహమ్మద్ రఫీ,సె.గ్రే.టీ.**
**మం.ప.ప్రా.పాఠశాల,పిడుగురాళ్ళ9290794844**